**పత్రికాప్రకటన** **కాకినాడ, నవంబర్ 5, 2019.**

తల్లులు మరణాలు ( మెటర్నల్ డెత్స్) జరగకుండా వైద్యాధికారులు అంగన్ వాడీ, ఆశా వర్కర్లు, ఎఎన్ఎమ్ సమన్వయం, శ్రద్ధపెట్టి తగు చర్యలు చేపట్టాలని జాయింట్ కలక్టర్-2 జి.రాజకుమారి ఆదేశించారు. మంగళవారం నాడు కాకినాడ కలక్టరేట్ లో మెటర్నల్ డెత్స్ పై సంబంధిత అధాకారులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా జేసి-2 జి.రాజకుమారి మాట్లాడుతూ తల్లులు, గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పై ఆశ, ఎఎన్ఎం, అంగన్ వాడీ వర్కర్లు ప్రణాళికను రూపొందించి ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. ప్రభుత్వం పోషణ్ అభియాన్ కార్యక్రమం ద్వారా చిన్న పిల్లలు, గర్భిణీలు, తల్లులకు పౌష్టికాహారం అందించటానికి వెయ్యి రోజులు కార్యక్రమంను గత సెప్టెంబరు నెల నుండి అమలు చర్యలు చేపట్టిందన్నారు. మహిళ గర్భందాల్చిన దగ్గర నుండి ప్రసవం వరకు ఆమె వివరాలు రిజిస్టరు చేసి వైద్య పరీక్షలు నిర్వహించి, సకాలంలో ఇమ్యూనైజేషన్ ఇంజక్షన్లు, మందులతో పాటు పౌష్టికాహారం అందించాలన్నారు. రక్తహీనత, గుండె వ్యాధులు వంటి హైరిస్క్ కేసులను గుర్తించి వారికి అవగాహన కల్పించి ప్రసవ సమయానికి ముందే ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి వైద్య సేవలు అందజేయాలని ఆమె సూచించారు. బాలింతలు, ప్రసవసమయాల్లో మహిళలు మరణిస్తే సంబంధిత ఆశ, అంగన్ వాడీ, ఎఎన్ఎం, వైద్యాధికారుల పై చర్యలు చేపడతామని జేసి-2 రాజకుమారి హెచ్చరించారు. 2019 జనవరి నుండి సెప్టెంబరు వరకు 22 మంది తల్లులు మరణాలు సంభవించగా 8 కేసులు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఒక కేసుకు సంబంధించి రీవెరిఫికేషన్ చేయాలని, రెండు కేసులకు సంబంధించి పూర్తి స్థాయిలో ఫైల్స్ అందజేయాలని సంబంధిత పి.హెచ్.సి. వైద్యాధికారులను ఆదేశించారు. ప్రతి నెలా మెటర్నల్ డెత్స్ పై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగి తల్లులు ఎవరైనా మరణిస్తే సంబంధిత వైద్యులు, అటెండెంట్ ఈ సమావేశానికి హాజరయ్యేలా చర్యలు చపట్టాలని డియంహెచ్ఓను జేసి-2 ఆదేశించారు. స్కానింగ్స్ తదితర వైద్య పరీక్షలకు సంబంధించి ఖచ్చితంగా రికార్డులు నిర్వహించాలని ఆమె సూచించారు. వైద్యాధికారులు కూడా సంబంధిత రికార్డులు నిర్వహించాలన్నారు. ఆశ, ఎఎన్ఎమ్ పని చేసే ప్రాంతంలో తప్పనిసరిగా

నివాసముండాలని జేసి-2 ఆదేశించారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో సంబంధిత వైద్యులు, సౌకర్యాలు తగినంత మట్టుకు ఉన్నప్పటికీ కాకినాడ జిజిహెచ్ కు రిఫర్ చేస్తున్నారని, ఇందుకు సంబంధించిన వివరాల నివేదికను 6వతేదీ నాటికి కలక్టరేట్ కు సమర్పించాలని డియంహెచ్ఓ, డిసిహెచ్ఎస్ ,జిజిహెచ్ సూపరింటెడెంట్ ను ఆమె ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ బి.సత్యసుశీల, డిసిహెచ్ఎస్ డా.రమేష్ కిషోర్, జిజిహెచ్ గైనకాలజిస్టు డా.లావణ్య, డిఐఓ డా.మల్లిక్, డా.కేశవప్రసాద్, డా. పివివి సత్యనారాయణ, మహిళా, శిశు సంక్షేమ శాఖ పిడి సుఖజీవన్ బాబు, వైద్యాధికారులు, ఆశ, అంగన్ వాడీ, ఎఎన్.ఎమ్. లు తదితరులు పాల్గొన్నారు.

**పత్రికాప్రకటన** **కాకినాడ, నవంబర్ 5, 2019.**

రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖా మంత్రి ధర్మాన కృష్ణ దాస్ ఈ నెల 6వతేదీన ఉ.10.30 గంటలకు కలక్టరేట్ లో ఆర్ అండ్ బి అధికారుల సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. అనంతరం మ.1.30 గంటలకు కాకినాడ నుండి బయలుదేరి మబాగమ్(MABAGAM) వెళతారు.

( సమాచార శాఖ చే జారీ )